సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 20 మార్చి 2025 | పేజీలు 9


## 25న ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో కల్యాణోత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మార్చి 25వ తేదీ శ్రీవారి కల్యాణం వైభవంగా జరుగనుంది. ప్రతి నెలా శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని ఉదయం



10.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారికి కల్యాణం నిర్వహిస్తున్న విషయం విధితమే. గృహస్తులు(ఇద్దరు) రూ.300లు చెల్లించి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అప్పం, అన్నప్రసాదాలు బహుమానంగా అందజేస్తారు.

### 24న శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో గజవాహన సేవ

తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో మార్చి 24వ తేదీ గజవాహన సేవ వైభవంగా జరుగనుంది. ప్రతినెలా ఉత్తరాషాడ నక్షత్రం సందర్భంగా టీటీడీ గజవాహన సేవను నిర్వహిస్తున్న విషయం విధితమే. ఇందులో భాగంగా రాత్రి 7 గంటలకు పద్మావతి అమ్మవారు గజ వాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించనున్నారు.

## తిరుపతి జిల్లాను
# ఏకో టూరిజం హబ్‌గా మారుస్తాం

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**
తిరుపతి జిల్లాలో ఎక్కువ మంది పర్యాటకులు సందర్శించే ప్రాంతాలను, పర్యాటక శాఖ అటవీశాఖ అధికారులు సమన్వయంతో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్. ఎస్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ హాల్ నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఎఫ్ఓ పి.వివేక్‌తో కలసి జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయుటకు సంబంధించి అటవీ శాఖ అధికారులు, పర్యాటక శాఖ అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాను ఎకో టూరిజం ప్రమోషన్ కొరకు హబ్ అండ్ స్పోక్స్ మోడల్ పద్ధతిలో చేపట్టి పేద వర్గాల చేతివృత్తుల కళాకారులు, హ్యాండీ క్రాఫ్ట్ మెన్ తదితరులకు జీవనోపాధి కల్పించే దిశలో వనప్రసాదిని కొనసాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎర్రచందనం మొక్కలకు జియో టాగింగ్, ఆర్గానిక్ ఉత్పత్తుల అమ్మకాలు, ఎకో టూరిజం ప్రమోషన్, వన్

మిగతా 2లో





## వెంకటగిరి
# వైసీపీలో విబేధాలు

**వైసీపీ కౌన్సిలర్ల మధ్య కుదరని సయోధ్య**

**మున్సిపల్ చైర్పర్సన్ నక్కా భానుప్రియపై అవిశ్వాసం**

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:**
వెంకటగిరిలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. మున్సిపల్ చైర్పర్సన్ నక్కా భానుప్రియపై అవిశ్వాసం పెట్టారు. సొంత పార్టీ (వైసిపి)16 మంది కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిసి అవిశ్వాస తీర్మానానికి వినతి పత్రం అందజేశారు. ఈ క్రమంలో వెంకటగిరి మున్సిపల్ చైర్ పర్సన్ నక్కా భానుప్రియపై అవిశ్వాస తీర్మానానికి రంగం సిద్ధమైంది. అవిశ్వాస తీర్మానానికి కావాల్సిన నాలుగు సంవత్సరాల కాలం సోమవారంతో పూర్తి కావడంతో అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టారు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల అనంతరం 6నెలల తర్వాత జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 25 వార్డులకు గాను 25 వార్డులలో వైసీపీ కౌన్సిలర్లే గెలిచి రికార్డు సృష్టించారు. వీరిలో 3, 5, 7 వార్డులకు చెందిన ప్రభావతి, నారి శేఖర్, చంద్రశేఖర్రెడ్డి మాత్రం తెలుగుదేశం పార్టీ గూటికి చేరిపోయారు. మిగిలిన 22 మంది వైసీపీ కౌన్సిలర్ల మధ్య సయోధ్య కుదరక పోవడంతో పాలన అస్తవ్యస్తంగా నడిచిందని, గడిచిన వైసీపీ ప్రభుత్వంలో వెంకటగిరి మున్సిపాలిటీలో అభివృద్ధి పై దృష్టి సారించక పోగా, మున్సిపాలిటీ అభివృద్ధికి చైర్ పర్సన్ నక్క భానుప్రియ ఏమాత్రం



సహకరించ లేదని అసమ్మతి కౌన్సిలర్లు ఆరోపిస్తూ అవిశ్వాస తీర్మానికి ముందడుగు వేశారు. కొంత కాలంగా మున్సిపల్ చైర్ పర్సన్ నక్క భానుప్రియ

మిగతా 2లో

# క్యాన్సర్ నిర్ధారణ యంత్రం ప్రారంభం

**ముఖ్యఅతిథిగా హాజరైన డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషనల్ (డిఎంఈ) డా డిఎస్‌వల్ నరసింహ**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఎస్వీ వైద్య కళాశాల, ప్రసూతి ఆసుపత్రికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ), డాక్టర్ డి.ఎస్.వి.ఎల్. నరసింహం. ప్రసూతి వైద్యశాలలో మెమోగ్రామ్ యంత్రంను అనగా (రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరికరం మహిళా రోగులకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ చేయడానికి ఉపయోగపడే పరికరాన్ని ఈరోజు ఆయన చేతుల మీదగా ప్రారంభించి ఉపయోగంలోకి తీసుకురావడం జరిగింది. ఈ పరికరం క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయడానికి, పేద మహిళ రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అని ఆయన



తెలిపారు. ఈరోజు ప్రసూతి ఆసుపత్రిలో ప్రతి ఒక్క మహిళ ఈ యొక్క పరీక్షలు చేసుకుని క్యాన్సర్ బారిన పడకుండా వారి సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. తదుపరి రుయా ఆసుపత్రిని సందర్శించి, కొత్తగా నిర్మిస్తున్న నిర్మాణాలు వాటిలో లోపాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా యూజీ లెక్చరర్ గ్యాలరీస్ ని, పీజీ హాస్టల్ నిర్మాణానికి కేటాయించిన బడ్జెట్ నుండి, ఎస్ వి వైద్య కళాశాల ప్రిన్సిపాల్, మరియు, రుయా ఆస్పత్రి సూపరిటెండెంట్ సమన్వయముతో మొదట ప్రాధాన్యతతో నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిప్యూటీ ఈవో రమణకు సూచనలు తెలిపారు.

అన్ని విభాగాల అధిపతులతో విభాగాల లోని లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. త్వరలో అన్ని అసిస్టెంట్ ప్రొఫెసర్, పోస్టులు, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టు, ప్రొఫెసర్ పోస్టు

మిగతా 2లో



# సీఎం పర్యటనకు భద్రతా ఏర్పాట్లు ఎస్పీ పరిశీలన

**ముఖ్యమంత్రి పర్యటించు మార్గాలలో కాన్వాయ్ రిహార్సల్ నిర్వహించిన ఎస్పీ**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గురువారం సాయంత్రం రేణిగుంట

మిగతా8లో



## రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.25 (గురువారం)

సెహరి : 5.01 (శుక్రవారం)

## వెంకటగిరి వైసీపీలో విబేధాలు

(మొదటిపేజీ తరువాయి)

మేనమామ నక్కా వెంకటేశ్వరరావు మున్సిపాలిటీలో మొత్తం పెత్తనం చేలాయించడంతో ఆయన తీరుపై మున్సిపల్ కౌన్సిలర్‌లు అసంతృప్తి వ్యక్తం చేశారు. అసంతృప్త కౌన్సిలర్లను ఏక తాటిపైకి తెచ్చేందుకు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దొంతు శారద బాలకృష్ణ చేసిన ప్రయత్నాలు ఫలించడంతో ఆలస్యం చేయకుండా కలెక్టర్ వెంకటేశ్వర్ ని కలిసి వినతి పత్రం అందించారు. ఈ పరిణామంతో వెంకటగిరిలో ఉన్న 25 మంది వైసీపీ కౌన్సిలర్ల మధ్య ఉన్న అంతర్గత విభేదాలు ఒక్కసారిగా బగ్గుమన్నాయి. సొంత పార్టీ కౌన్సిలర్లే ఇలా చేయడంతో పట్టణంలో ఎక్కడ చూసినా వెంకటగిరి వైసిపి ఇంచార్జ్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఏమి చేస్తాడు, పార్టీలో పరిస్థితులు ఎలా చక్కబెడతాడో అనే చర్చ నడుస్తుంది.

## మహిళల ఉచిత బస్సు హామీపై భూమన అభినయ్ రెడ్డి నిరసన, అరెస్ట్



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలు చేస్తానని ప్రకటించారు. అయితే, ఇప్పటివరకు ఈ హామీపై కార్యాచరణ ప్రకటించకపోవడంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత భూమన అభినయ్ రెడ్డి నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఉచిత బస్సు ప్రయాణాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆందోళన కొనసాగుతుండగా, భూమన అభినయ్ రెడ్డి గారిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్రంగా స్పందిస్తూ, ఎన్నికల హామీలను ఆలస్యం లేకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సాయి సుధా హాస్పిటల్‌లో ఉచిత బిఎండి పరీక్షలు

**తిరుపతి, రెవెన్యూ, మేజర్‌న్యూస్:** స్థానిక రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని శ్రీ సాయి సుధా మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2.0 వరకు ఉచిత బియండి పరీక్షలు నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో ప్రముఖ ఎముకలు, కీళ్ల నరముల వైద్య నిపుణులు డాక్టర్ బి. సుకుమార్ ఇంటస్ ఫార్మా లిమిటెడ్ కంపెనీ ముంబయి వారిచే ఉచిత పరీక్షలు చేయడంతో పాటు సలహాలు సూచనలు తెలిపారు. డాక్టర్ సుకుమార్ మాట్లాడుతూ 45సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ఎముకల సాంద్రత పరీక్షించుకోవాలని, ఎముకల సాంద్రత ఎంత తీసుకున్న క్యాల్షియం సరిపోతుంద లేదా అనేది తెలుసుకోవడం కోసం క్రమం తప్పకుండా ప్రతి 3 నెలలకు ఒకసారి ఎముకల వైద్యుల్ని కలిసి పరీక్షలు చేయించుకుంటూ ఉండాలన్నారు.ఎక్సరే బోన్ డెన్సిటీ టెస్ట్ పరీక్షలతో ఎముకల సాంద్రతను తెలుసుకొని క్యాల్షియం పరిమాణాన్ని సాధ్యమైనంతవరకు ఆహారం ద్వారానే భర్తీ చేసుకోవాలన్నారు.40 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరిలో ఎముకల సాంద్రత తగ్గడంలో అనుకూలత, ఎముకలకు సంబంధించిన సమస్యలు తలెత్తకుండా పరీక్షలు నిర్వహించి వారిలోని ఎముకల సాంద్రతను తెలుసుకొని తగిన నివారణ చర్యలను తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. డాక్టర్ సుబ్బానాయుడు మాట్లాడుతూ ఎముకలలో కాల్షియం తగడం వల్ల వచ్చే సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 70 మందికి పైగా పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధారాణి, డాక్టర్ సుబ్బా నాయుడు, డాక్టర్ హిమబిందు, ఫిజియోథెరపీ డాక్టర్ సునీత,సురేంద్ర,సుజాత, విశ్వనాథ్, పార్వతి, శీను,హేమంత్, ప్రవీణ్, సోమశేఖర్, మహేష్, కమల్, దేవ, నరేంద్ర, సిస్టర్స్ జయకుమారి, సింధు, ఇంటస్ ఫార్మా కంపెనీ ప్రతినిధి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతి జిల్లాను ఏకో టూరిజం హబ్‌గా మారుస్తాం

(మొదటిపేజీ తరువాయి)

డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ కింద ఎర్రచందనం వాటి ఉత్పత్తులు ముఖ్యమైన అంశాలని, ప్రజల్లో ప్రతి ఒక్కరిలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన బాధ్యత కలిగేలా అన్ని వర్గాల వారిని, కమ్యూనిటీ భాగస్వామ్యంతో పలు కార్యక్రమాలు చేపట్టి సుస్థిరమైన అభివృద్ధి సాధించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఎక్కువ మంది పర్యాటకులు సందర్శించే ప్రాంతాలను గుర్తించి పర్యాటక శాఖ అటవీశాఖ అధికారులు సమన్వయంతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలన్నారు. తిరుపతి జిల్లాను పర్యాటకరంగా అభివృద్ధి చేయడంతో పాటుగా చేతి వృత్తులవారికి హస్తకళాకారులకు జీవనోపాధి అవకాశాలు కల్పించుటకు అటవీ జిల్లా పర్యాటక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యాటక శాఖ ద్వారా కల్యాణి డ్యామ్, జూ పార్క్ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, పర్యాటక శాఖ ఆర్.డి రమణ ప్రసాద్ కి సూచించారు. చేతి వృత్తుల వారికి హస్తకళాకారులకు ఎర్రచందనం తో వివిధ రకాల బొమ్మలు తయారు చేసి వారు విక్రయించుకొనేందుకు పర్యాటక ప్రాంతాలలో స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యాటక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నిర్ధారణ యంత్రం ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)



ప్రమోషన్లు పూర్తి చేస్తామని, ప్రతిపాదనలన్నీ కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ జి.రవి ప్రభు, మాజీ రుయా సూపర్డెంట్ డాక్టర్ భారతి, డాక్టర్ రుయా ఆసుపత్రి ఇంచార్జ్ సూపరిటెండెంట్ డాక్టర్ మధుసూదన్, ప్రసూతి వైద్యశాల సూపరిటెండెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి, డాక్టర్ ప్రమీల , ప్రసూతి వైద్యశాల సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ ఆర్ ఆర్ రెడ్డి, రుయా ఆస్పత్రి అడ్మిన్ ఆఫీసర్ కనక నరసారెడ్డి, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఎస్ ఎన్ మూర్తి, రుయా ఆసుపత్రి సిబ్బంది, ప్రసూతి ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది, ఫార్మసీ ఆఫీసర్ శశి, మరియు ఎస్ వి వైద్య కళాశాల పి ఆర్ ఓ. వీర కిరణ్ పాల్గొన్నారు.

## విత్తన శుద్ధితో అధిక దిగుబడులు సాధించవచ్చు

### పెథాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ అరుణశ్రీ

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:**

విత్తన శుద్ధితో వ్యవసాయదారులు అధిక దిగుబడులు సాధించవచ్చని తిరుపతి వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల ప్లాంట్ పెథాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ అరుణశ్రీ అన్నారు. పూతలపట్టు మండలం తిమ్మిరెడ్డి పల్లెలో మొక్కలు తెగుళ్ల శాస్త్రీయ విధానం పంటలు దిగుబడులపై షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక ద్వారా షెడ్యూల్ కులాల రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేరుశనగ పంటలో శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే దిగుబడులు సారి అంత వచ్చని విత్తనం ఎంపిక నుండి పంట కోత వరకు చేపట్టవలసిన సమగ్ర యాజమాన్య పద్ధతులు, సమగ్ర ఎరువుల యాజమాన్యం, యాంత్రీకరణ, కలుపు నివారణ గురించి రైతులకు తెలియచేశారు నాణ్యమైన అధిక దిగుబడులు సాధించడానికి చేపట్టవలసిన విత్తన శుద్ధి, మొక్కల సాంద్రత, పూత సమయాల్లో జిప్సం వాడకం వల్ల కలిగే ఉపయోగాలు,పంట చుట్టూ జొన్న, మొక్క జొన్న పంటల వలన కలుగు ప్రయోజనాలు గురించి తెలియజేశారు. భూమిలో ఏ పంట వెయ్యాలన్న భూసార పరీక్షలు తప్పని సరిగా చేసుకోవాలన్నారు. ప్రస్తుతం మామిడి పంటలు జిల్లాలో అధికంగా ఉన్నాయని వాటికి తీసుకోవలసిన జాగ్రత్తలు మందులు పిచికారి విధానాన్ని గురించి రైతులకు తెలియజేశారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు సేంద్రీయ సాగు విధానాలను రైతులకు తెలియచేశారు. ఏ పంటకు ఏ ఎరువులు వేయాలో సంబంధిత వ్యవసాయ అధికారులను సలహాతీసుకొని వేయాలన్నారు. దుకాణ దారులు చెప్పిన ఎరువులు వేస్తే పంటలు పాడవుతాయని తెలిపారు. ప్రతి సచివాలయాల్లో అగ్రికల్చర్ అధికారులు ఉన్నారని వారి సలహాలు తీసుకొని పంటలు వేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతీస్తున్నదని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పంటలకు పిచికారి చేసేటప్పుడు తీసుకోవలసిన చర్యలు గురించితెలియజేశారు.షెడ్యూల్ కులాల 30 మంది రైతులకు మాస్కులు, బ్లౌజులు, కంటి అద్దాలు, కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మధురవాణి సిబ్బంది నీలిమ ప్రభావతి రైతులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఛలో విజయవాడ

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఏపీఎస్ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27న ఛలో విజయవాడ మహా ప్రదర్శనలో పాల్గొని



జయప్రదం చేయాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ గూడూరు డివిజన్ యూనియన్ నాయకులు ఎం.శేషయ్య కోరారు. బుధవారం ఉదయం గూడూరు డిపో ఎదుట నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ ఉన్నతాధికారులకు సమస్యలను వివరిస్తూ అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినా ఇంకా అపరిష్కృతంగా ఉన్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 27న విజయవాడ వీసీ అండ్ యం.డి. కార్యాలయం వద్ద జరుగుచున్న మహాప్రదర్శనలో ఆర్టీసీలో రిటైర్డ్ అయిన సోదర, సోదరీమణులు, మరియు సర్వీసులో ఉన్న ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాప్రదర్శన జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బి.వి.రమణయ్య రిటైర్డ్ ఎంప్లాయిస్ గూడూరు డివిజన్ యూనియన్ నాయకులు, వై.హరినాథ్ ట్రెజరర్,ఎస్ రత్నయ్య, ఏ.రాజారాం, ఇ జయచంద్ర, సి.హెచ్ గోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు విజయలక్ష్మి, తిరుపతమ్మ, బి.రామమ్మ పాల్గొన్నారు.

## పది పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డీఈఓ

**కోట, మేజర్‌న్యూస్:** కోటలో పది పరీక్షా కేంద్రాలను తిరుపతి



జిల్లా విద్యాశాఖ అధికారి కేవీయన్ కుమార్ తనిఖీ చేశారు. కోట మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం కూడా తనిఖీ చేశారు. అనంతరం కోటలోని బీసీ, ఎస్సీ గురుకుల పాఠశాలలో పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.

## గ్రామ సచివాలయం తనిఖీ

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని తిరుమూరు గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ కార్యాలయంలోని పలు రికార్డులు, సర్వేకి సంబంధించిన అప్డేట్స్‌ని సచివాలయ సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నారు.



బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా సచివాలయ సిబ్బంది విధిగా వేసి తదుపరి తమ విధుల్లోకి వెళ్ళవలసిందిగా సూచించారు. ప్రభుత్వం సూచించిన అన్ని సర్వేల్లో తిరుమూరు గ్రామ సచివాలయాన్ని ప్రథమంలో నిలవాలని పంచాయతీ కార్యదర్శి తిరువూరు సురేష్ ని ఆదేశించారు. గ్రామ సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను సకాలంలో పూర్తి చేయవలసినదిగా సిబ్బందిని ఆదేశించారు. రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి లేకుండా సచివాలయం సిబ్బంది ముందస్తుగా చూసుకోవాలన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయో అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ మహిళా పోలీస్, వి.ఆర్.ఓ హరిబాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కిషోర్, డిజిటల్ అసిస్టెంట్ షమీయుల్లా పాల్గొన్నారు.

## మోహన్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** ప్రముఖ సినీ నటుడు,మాజీ ఎంపీ డాక్టర్ ఎం.మోహన్ బాబుకు నాయుడుపేట మండలంలో బిరదవాడ గ్రామానికి చెందిన టీడీపీ లీగల్ సెల్ న్యాయవాది పనబాక గంగరాజు, పనబాక గంగబాబులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం తిరుపతి సమీపంలోని మోహన్ బాబు యూనివర్సిటీలో జరిగిన ప్రముఖ సినీ నటుడు, మాజీ ఎంపీ డాక్టర్ ఎం మోహన్ బాబు జన్మదిన వేడుకల్లో వారు పాల్గొన్నారు. వారు మోహన్ బాబుకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# జాతర గ్రామానికి చేరాలంటే భక్తులకు ఇక్కట్లే!

### కంటి తుడుపు చర్యలేనా!.. పట్టని అధికారులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రతిష్టాత్మకమైన పోలేరమ్మ జాతర సమీపిస్తున్నా రవాణ సౌకర్యాల కల్పనలో అధికారుల నిర్లక్ష్యంపై భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 25 నుంచి నియోజకవర్గ పరిధిలోని తూర్పుకనుపూరు గ్రామంలో పోలేరమ్మ జాతర ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారు. జాతర సందర్భంగా తూర్పుకనుపూరు గ్రామానికి జిల్లా నలుమూలల నుంచే కాకుండా నెల్లూరు, వెంకటగిరి, రాపూరు, సూళ్లూరుపేట, నాయుడుపేట, తిరుపతి, వాకాడు, గూడూరు డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నిర్వహిస్తారు. జాతర సందర్భంగా ఆర్టీసికి పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతుంది. అయితే ఈ సారి జాతర గ్రామానికి వెళ్లే రహదారులన్నీ అస్థవ్యస్తంగా తయారై ఉన్నాయి. వరగలి రహదారి కూడలి జాతీయ రహదారి 15 నుంచి వెళ్లే రహదారి, కోట నుంచి కనుపూరు వెళ్లే రహదారులు తీవ్రంగా దెబ్బతిని ఉన్నాయి. సాగరమాల రహదారుల నిర్మాణం జరుగుతుండడంతో పెద్ద ఎత్తున ఆ గుత్తేదారు సంస్థ వాహనాలు భారీ లోడుతో వెళుతుండడంతో సంవత్సరం రోజులుగా కనీస మరమ్మతులకు నోచుకోని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం దాదాపు రూ.80లక్షలతో మరమ్మతులు చేపట్టి ఆ భారీ వాహనాల రాకపోకల కారణంగా మూణ్ణాళ్ల ముచ్చటే అయింది. ప్రభుత్వ భూములు, పేదల భూముల్లో కొల్లగొట్టి ప్రభుత్వ ఖజానాకు పంగనామాలు పెడుతున్నా మామూళ్ల మత్తులో జోగుతున్న అధికారులు గుత్తేదారుచే కనీస మరమ్మతులు కూడ చేపట్టలేక చేతులెత్తశారని తెల్సింది. జీతర సమీక్ష సమావేశంలో సబ్ కలెక్టర్ సైతం రహదారి మరమ్మతులపై ఎటువంటి హామీ ఇవ్వలేమంటూ పేర్కొన్నట్లు సమాచారం. దీంతో వరగలి మార్గంలో ప్రయాణం నరకంగా మారే అవకాశం ఉంది. రెండు రోజులుగా గుత్తేదారు సంస్థ రహదారి మరమ్మతులకు చర్యలు చేపట్టినా సకాలంలో పూర్తి చేస్తార




అన్నదానిపై సందిగ్ధత నెలకొంది. రహదారిపై గుంటలకు తోడు విపరీతమైన దుమ్ముతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నెల్లూరు ముత్తుకూరు మార్గం కూడ గుంటలు మయంగా మారి ప్రయాణం నరక ప్రాయంగా ఉంది. అదే విధంగా కోట మార్గంలో సైతం జాతర గ్రామానికి వెళ్లే మార్గం తీవ్రంగా మరమ్మతులకు గురై ఉన్నాయి. దీనికితోడు కోట పట్టణంలో రహదారి నిర్మాణంలో జాగుతున్న జాప్యం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతర సందర్భంగా వచ్చే వందలాది వాహనాలను ప్రత్యామ్నాయ మార్గంలో పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నా చిన్న రహదారులకు తోడు ఇరుకు వీధులు కావడంతో తీవ్ర ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అలక్ష్యం జాతరపై ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు. జాతరకు వచ్చే అసంఖ్యాక భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పరిష్ట చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## నిజ జీవితంలో స్థూల ఆర్థిక విశ్లేషణ, అవగాహన సదస్సు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఆర్థిక శాస్త్ర విభాగం న్యాయ శాస్త్ర విభాగము సంయుక్తంగా నిర్వహించిన సదస్సు నందు డాక్టర్ వెంకట మునిరెడ్డి ,ప్రొఫెసర్ ఇన్ ఎకనామిక్స్, డాక్టర్ హరిసింగ్ విశ్వవిద్యాలయం, మధ్యప్రదేశ్ ఉపన్యాసకులుగా వ్యవహరించి నేటి సమాజంలో స్థూల ఆర్థిక సూచికలైన స్థూల జాతీయ ఉత్పత్తి, ద్రవయోల్బణం, నిరుద్యోగత, వడ్డీ రేటు గత ఐదు సంవత్సరాల కాలంలో వచ్చిన మార్పులను విశ్లేషించారు. అదేవిధంగా వినియోగదారుల విశ్వాస సూచిక మ్యానుఫ్యాక్చరింగ్ సూచికను ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. డాక్టర్ పి మాధవి ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో పరస్పర ఆధారపడ్డ ఆర్థిక అంశాల అవగాహన ప్రాముఖ్యతను వివరించారు. డాక్టర్ మాధురి పరదేశి, లా డిపార్ట్మెంట్ హెడ్ మాట్లాడుతూ న్యాయ శాస్త్రంలో ఆర్థిక విశ్లేషణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక శాస్త్ర విద్యార్థినులు, న్యాయ శాస్త్ర విద్యార్థినులు, పరిశోధన విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## గేట్‌లో జాతీయ స్థాయిలో వర్షిత్‌కు 13వ ర్యాంకు



**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** గేట్ 2025 (గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్) ఫలితాలలో తెలుగు తేజం చిత్తూరు విద్యార్థి అయిన జి.వర్షిత్ జాతీయ స్థాయిలో 13వ ర్యాంకు సాధించాడు. ఫిబ్రవరి 1,2, 15, 16 తేదీలలో నిర్వహించిన ఆన్లైన్ పరీక్షా ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఇందులో జి.వర్షిత్ చిత్తూరు నారాయణ స్కూల్‌లో ఏడో తరగతి వరకు, 8వ తరగతి నుండి పది వరకు సర్ సిఆర్ఆర్ స్కూల్‌లో విద్యాభ్యాసం చేసి అనంతరం విజయవాడలోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ విద్యను పూర్తి చేసి ఇంజనీరింగ్ విద్యను ఎన్ఐటి కాలేజ్ క్యాలికట్‌లో ప్రస్తుతం మూడవ సంవత్సరం చదువుతున్నాడు. వర్షిత్ మొదటి ప్రయత్నంలోనే గేట్ ఫలితాలలో ఉత్తమ ఫలితాన్ని పొందడం గర్వకారణం, వర్షిత్ తల్లి దండ్రులు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. తండ్రి జి.సుధాకర్ ప్రస్తుతం యాదమరి మండలంలోని కే. గొల్లపల్లి హై స్కూల్ ప్లస్ నందు, తల్లి జే.పద్మజ అదే మండలంలో దలవాయిపల్లి ప్రాథమిక పాఠశాల నందు ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నారు.

**నోటీసు**

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా చిత్తూరు జిల్లా ఎస్ఆర్ పురం మండలం డీకే మర్రిపల్లి పంచాయతీ ఎస్ మఠం గ్రామంలో ధర్మరాజుల ఆలయం కలదు. సదరు దేవాలయాన్ని దేవాదాయ శాఖ నందు సెక్షన్ 43 కింద రిజిస్ట్రేషన్ చేయదలిచినాము. ఇందుకు సంబంధించి ఏదైనా అభ్యంతరాలు ఉన్న యెడల సహాయ కమిషనర్ దేవాదాయ శాఖ చిత్తూరు వారి కార్యాలయం నందు 15 రోజుల లోపు అభ్యంతరాలు తెలియజేయగలరు

ఇట్లు: **ఆలయ కమిటీ**
**ధర్మరాజుల దేవాలయం,** ఎస్ మఠం గ్రా॥,
ఎస్.ఆర్ పురం మం॥, చిత్తూరు జిల్లా

## మహిళలకు అవని డిపాజిట్ పథకం ఒక వరం

### సత్యవేడు డీసీసీ బ్యాంక్ మేనేజర్ కార్తీక్

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కొత్తగా తీసుకొచ్చిన అవని డిపాజిట్ పథకం మహిళలకు ఒక వరమని తిరుపతి జిల్లా సత్యవేడు డిసిసి బ్యాంక్ మేనేజర్ కార్తీక్ అన్నారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అవని డిపాజిట్ పథకం కేవలం మహిళలకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఈ పథకంలో డిపాజిట్ చేసుకున్న వారికి అత్యధికంగా 8.30 శాతం బ్యాంకు వడ్డీ చెల్లిస్తుందన్నారు. అదే సీనియర్ సిటిజన్ మహిళలకు అయితే 8.40 శాతం వడ్డీ వస్తుందన్నారు. అవని డిపాజిట్ పథకం కాల పరిమితి 333 రోజులుగా బ్యాంకు యాజమాన్యం నిర్ణయించిందన్నారు. పథకంలో కనిష్ట డిపాజిట్ 10,000 నుంచి స్వీకరిస్తామన్నారు. తమ బ్యాంకులో అవని డిపాజిట్ పథకంలో డిపాజిట్ సొమ్ముకు డిఐసిజిసి ఇన్సూరెన్స్ రక్షణ కూడా ఉంటుందన్నారు. డిపాజిట్ స్వీకరణ మార్చి 7వ తేదీ నుంచి ప్రారంభమైందన్నారు. పథకానికి 2025 మార్చి 31 తుది గడువు అని ఆయన వివరించారు. ఈ పథకంలో డిపాజిట్ చేసి అత్యధిక వడ్డీని పొందాలన్నారు. అవని డిపాజిట్ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



**తమిళనాడులోని అంబూర్, తిరుపత్తూర్ జిల్లా గౌరవనీయమైన సబ్-ఆర్డినేట్ న్యాయమూర్తి ముందు**

**HMOP No. 03/2024**

A.గోపి .......పిటీషనర్

Vs

S.నాని @ భాగ్యలక్ష్మి .......ప్రతివాది

**ప్రచురణ ద్వారా నోటీసు**

To,
S.నాని @ భాగ్యలక్ష్మి, W/o. A. గోపి D/o సుధాకర్, CCS కాలనీ, 75 దొడ్డిపల్లి, చిత్తూరు మండలం & జిల్లా, ఆంధ్రప్రదేశ్-517 214.

ఇందుమూలముగా పైన పేర్కొన్న పిటీషనర్, పై HMOP ని ఏర్పాటు చేశారు. నం.03/2024 గౌరవనీయ న్యాయస్థానం ముందు, కానీ రిజిస్టర్ పోస్ట్ ద్వారా నోటీసు పంపినప్పటికీ, పిటీషనర్ దావాకు సమాధానం ఇవ్వడానికి మీరు గౌరవనీయమైన కోర్టుకు హాజరు కావడంలో విఫలమయ్యారు. అందువల్ల మీరు 21-03-2025న ఉదయం 10:30 గంటలకు మీరు ఆ రోజు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలున్నచో తెలుపుకోవలసినది. అట్లు లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

ఇట్లు: **జి. మూర్తి,** B.A., B.L.
న్యాయవాది
అంబూర్, తిరుపత్తూరు జిల్లా.

# ప్రతి ఒక్కరూ ఆటల పోటీల్లో పాల్గొనాలి : తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

**- మెగా కార్పొరేట్ క్రికెట్ టి 20 లీగ్ 2025. విజేత పోలీసు జట్టు**
**- క్రికెట్‌తో పాటు వాలీబాల్ పోటీలు నిర్వహించాలి: కలెక్టర్**




**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరు ఆటల పోటీలలో పాల్గొనడం వల్ల ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉంటారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక ఎస్ వి తారకరామ స్టేడియం నందు ఈ నెల 8 నుండి నిర్వహించిన మెగా కార్పొరేట్ క్రికెట్ టి 20 లీగ్ 2025 విజేతలకు బహుమతులు పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆటల పోటీలలో పాల్గొనడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. ఈనెల 8 నుండి 10 రోజుల పాటు మంచి వాతావరణం లో క్రికెట్ పోటీలు నిర్వహించడం, అందులో 10 జట్లు పాల్గొనడం జరిగిందన్నారు. క్రికెట్ తో పాటుగా వాలీబాల్ వంటి టోర్నమెంటులు జిల్లాలో ఎక్కువగా నిర్వహించాలని మెగా కార్పొరేట్ చీఫ్ ఆర్గనైజర్ చీర్ల కిరణ్ కు సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికి ఆటల పోటీలలో పాల్గొనడం ఎంతయినా అవసరమైనదని తెలిపారు, చాలా చక్కగా ప్రతిభ కనబరిచిన ఫైనల్ విజేతలైన జిల్లా పోలీస్ జట్టు అమర్ రాజా ఇరుజట్లు కు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వై.అప్పారావు,రిజిస్టర్ భూపతినాయుడు,ఎయిర్పోర్ట్ డైరెక్టర్ పి.సి.రాయల్ విజేతలైన విన్నర్, రన్నర్ జట్లు సభ్యులకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విజేతలకు మెమెంటోస్ అందజేశారు.






## మూడు సంవత్సరాల సమస్య...

# మూడు రోజుల్లో పరిష్కరించడం అభినందనీయం

**-ఏపీఇసిఇఏ(3045) హర్షం**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్ :** మూడు సంవత్సరాల సమస్యను మూడు రోజుల్లో పరిష్కరించిన ఏపీ ట్రాన్స్కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ (విజయవాడ) కు అభినందనలు తెలియజేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీఇసీఇఏ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు.బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ..గత మూడు నెలలుగా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధిత కాంట్రాక్టర్ జీతాలు చెల్లించడం లేదంటూ వారు తమ సమస్యపై రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం లు స్పందించాలని వీడియోలు చేయడం జరిగిందన్నారు. దీనికి స్పందించిన ఏపీ ట్రాన్స్కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కార్మికులను వేధిస్తున్నటువంటి కాంట్రాక్టర్ ను తొలగించి 30 మంది కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపడం ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ అలాగే విద్యుత్ యాజమాన్యం జాయింట్ మీటింగ్ ఈనెల 18న ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ 220కేవీ నగిరి,132 కెవి నాగలాపురం,132 కెవి ఐరాల మండలాలలోని కార్మికుల కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని ప్రిన్సిపల్ ఎంప్లాయర్ జీతాలు చెల్లించాలని విద్యుత్ యాజమాన్యాలు తెలియజేయడం శుభపరిణామం అన్నారు.కాంట్రాక్టర్ కేవలం సూపర్వైజింగ్ మాత్రమే నిర్వహిస్తారని,ఇన్సూరెన్స్ ఈపీఎఫ్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తే పూర్తిగా విద్యుత్ యాజమాన్యం కాంట్రాక్ట్ అగ్రిమెంట్ అథారిటీ వారే బాధ్యత వహించాలని కాంట్రాక్ట్ లేబర్ (రెగ్యులేషన్ అండ్ అభాలిషన్) యాక్ట్ 1970 గుర్తు చేయడం జరిగింది అన్నారు.దీనికి లేబర్ కమిషనర్ కు 25 వేల విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాల తరఫున తాము హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.జేఎం డి హెచ్ఆర్డి ఏపీ ట్రాన్స్కో వారు ఇచ్చిన ఆదేశాలను కడప సిఈ వారు, తిరుపతి ఎస్ఇ వారు వెంటనే అమలు చేసి 30 మంది కార్మికుల కుటుంబాలు వెలుగులు నింపినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని సుధాకర్ అన్నారు.



## అన్న ప్రసాద కేంద్రంలో

# అదనపు ఈఓ వెంకయ్య తనిఖీలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మార్చి 20, 21వ తేదీలలో తిరుమల పర్యటన నేపథ్యంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి బుధవారం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ విజిలెన్స్, ఇంజినీరింగ్, గార్డెన్, అన్న ప్రసాదం అధికారులతో ముఖ్యమంత్రి పర్యటనకు చేయాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.అనంతరం అన్న ప్రసాదం నాణ్యత, రుచిపై భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు అన్న ప్రసాదం చాలా రుచికరంగా ఉందని అదనపు ఈవో వద్ద సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో రాజేంద్ర, గార్డెన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి శాస్త్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ప్రొటెక్టింగ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ అండ్

# ఐపీ మేనేజ్మెంట్ ఫర్ స్టార్టప్స్ పై సెమినార్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్, ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎం. ఉషారాణి కే. చందన శ్రీ ఆధ్వర్యంలో బుధవారం "ప్రొటెక్టింగ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ అండ్ ఐపీ మేనేజ్మెంట్ ఫర్ స్టార్టప్స్" పై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ కోటా నీల మణికంఠ, అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ టూరిజం మేనేజ్మెంట్, విక్రమ సింహపురి యూనివర్సిటీ, నెల్లూరు వ్యవహరించారు. విద్యార్థులకు ప్రాపర్టీ రైట్స్, ట్రేడ్ మార్క్స్, పేటెంట్స్ అండ్ పబ్లికేషన్స్ అను అంశాలపై అవగాహన కల్పించారు. దానితో పాటుగా ఐ.పి. రైట్స్ ని మనము ఎలా సద్వినియోగ పరుచుకోవాలి అని కూడా తెలిపారు. కొత్త సంస్థను లేదా ఆలోచనను మనము ఎలా వాణిజ్యకరంగా మార్చుకోవచ్చు అని కూడా తెలిపారు. అలాగే ఏదైనా కొత్తదాన్ని స్థాపించినప్పుడు దాని యొక్క ముఖ్య అంశాలను ఇతరులకు తెలియకుండా ఎలా కాపాడుకోవాలి దాని వల్ల మనకు ఉన్న ప్రయోజనాలు ఏమిటి అని విద్యార్థులకు అర్థమయ్యేలాగా బోధించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు విభాగాధిపతులు హాజరయ్యారు. సభ్యులు ప్రొఫెసర్ టి. శోభారాణి, డాక్టర్ లత ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.





# మున్సిపాలిటీ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

**- మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మున్సిపాలిటీని అనే విధాల అభివృద్ధి చేసే విధంగా అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక అన్నారు. నాయుడుపేటలోని అంబేద్కర్ భవనంలో చైర్ పర్సన్ కటకం దీపిక అధ్యక్షత కమిషనర్ షేక్ ఫజులుల్లా ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 18 అంశాలతో కూడిన అజెండాను కౌన్సిల్ సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం పలువురు కౌన్సిలర్లు వివిధ సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపికతో మాట్లాడుతూ నాయుడుపేట మున్సిపాలిటీలోని అన్ని వార్డులను అభివృద్ధి చేసే విధంగా అవసరమైన చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. కౌన్సిల్ సభ్యులు తెలియజేసిన సమస్యలను చర్చించి తగు చర్యలు చేపడుతామని తెలిపారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు - కమిషనర్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని నేటి ఎద్దడి నివారణకు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబుతో కలసి చర్యలు చేపట్టారు. అందులో భాగంగా బుధవారం ఉదయం కౌంటిన్య నాది వద్ద ఉన్న పంప్ హౌస్ ను సందర్శించడం జరిగింది. పంప్ హౌస్ ప్రక్కనే ట్రాక్టర్ లో ఇసుకను లోడ్ చేస్తున్న డ్రాక్టర్ ను పట్టుకొని సంబంధిత ఎమ్మార్వోకు అప్పగించడం జరిగింది. నీటి నిల్వలు తక్కువగా ఉన్నందువలన ఎండిపోయిన బోర్లను రిపేరింగ్ చేయుటకు కొత్త బోర్లు వేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఏప్రిల్ 12న హనుమాన్ శోభాయాత్ర

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** ఏప్రిల్ 12వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు విష హిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర అలాగే బైక్ ర్యాలీ నిర్వహిస్తామని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సుధాకర్ బాబు తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బజరంగ్దళ్ ప్రతినిధులతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవిత ధర్మాన్ని యువకులకు అందించడానికి నాడు హనుమంతుడు నిర్వర్తించిన స్వామికార్యం సామాజికార్యం నేడు ప్రతి ఒక్క హిందూ యువకులు నిర్వర్తించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హిందూ సమాజానికి ఎదురవుతున్న సవాల్లను ఎదుర్కోవడానికి,యువకుల్లో దేశభక్తిని, దైవభక్తిని నిర్మాణం చేయడానికి బజరంగ్ దళ్ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా ఏప్రిల్ 12వ తేదీ వీర హనుమాన్ విజయాత్ర, అలాగే బైక్ యాత్రను ఘనంగా నిర్వహించ తలపెట్టిందని తెలిపారు.ఈ విజయ యాత్ర ఎంఆర్.పల్లి,బాలాజీ కాలనీ,టౌన్ క్లబ్,గాంధీ రోడ్డు,నాలుగు కాళ్ల మండపం,వివి మహల్ రోడ్డు,కెటి.రోడ్డు,అన్నారావు సర్కిల్ మీదుగా కపిలతీర్థం వరకు ఉంటుందని ఆయన వివరించారు. కావున యువకులందరూ కాషాయ ప్రభంజనాన్ని సృష్టిద్దాం-విజయ యాత్రను జయప్రదం చేద్దామని పిలుపునిచ్చారు.

## ధీర వనిత సునీత విలియమ్స్: జిల్లా టిడిపి నాయకులు

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ధీర వనిత యోమ గామి సునీత విలియమ్స్ తొమ్మిది నెలల పాటు చంద్రమండలంలో ఉండి సురక్షితంగా భూ మండలానికి వచ్చిన ఆమెకు చిత్తూరు జిల్లా టిడిపి నాయకులు అభినందనలు తెలియజేశారు. బుధవారం నగరంలోని స్థానిక చిత్తూరు జిల్లా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్‌లు మాట్లాడుతూ స్త్రీ జాతి ఆణిముత్యం రోదసీలో ధీర వనిత అంతర్జాతీయ వ్యోమగామి విలియమ్స్ సునీత అవనీ నుండి భూమి పైకి రావడంతో యావత్ ప్రపంచ ప్రజలు ఆమెకి హర్షద్వానాలతో స్వాగతం పలుకు తున్నారన్నారు. చుక్కల తోటలో చక్కగా తిరిగి చందమామ లోని చిదంబర రహస్యాలు చేజిక్కించుకొని ధరణికి ఆగమనం, తొమ్మిది నెలలు క్రితం విలియమ్స్ సునీత నాసా కేంద్రంనుంచి ఆకాశంలోకి పక్షిగా ఎగసి పరిశోధనలు కోసం తొమ్మిది నెలలు పాటు నింగిలో అల్పాహారాలే ఆమెకి ఆహారాలు శూన్యాకాశంలో డేగ కళ్లతో సంచరించి చంద్రమండలం నుంచి భూమండలంకి రావడం, పరదేశంలో మనం పది రోజులు ఉంటే మాతృ దేశం మీద మమకారం పుడుతుంది వేల మైళ్ల దూరంలో



ఉన్న రోదసిలోకి వెళ్లి తొమ్మిది మాసాలు ధైర్యంగా, మనో నిబ్బరంగా ఉండడమంట్టే ఔరా ఆమె ఓర్పుకి, ప్రతిభ కు భారతీయుల జోహార్లు అని భూదేవి కన్న గొప్ప వారు అని గగనం కన్న విశాలత్వం ఉన్నవారని, నీలాకాశం లోని సాహస కృత్యానికి ఈ ప్రపంచంలో ఏడు వందల కోట్ల మంది ప్రజలు తమ శిరసులు వంచి నమస్కరిస్తూ అభినందనలు తెలుపుతూ స్వాగతం పలికారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు గోపాల్, చిత్తూరు పార్లమెంటు ఎస్సీ సెల్ కార్యదర్శి కందస్వామి తదితరుల పాల్గొన్నారు.

## మే 6,7 తేదీల్లో పోలేరమ్మ జాతర : ఆలయ ఈఓ రవికృష్ణ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట గ్రామదేవత పోలేరమ్మ జాతరను మే నెల 6, 7 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రవికృష్ణ తెలిపారు పట్టణంలోని వెలసి ఉన్న గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ జాతర మహోత్సవాన్ని మే 6, 7 తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవదాయశాఖ కార్యనిర్వహణాధికారి రవికృష్ణ, విన్నమాల పెద్దకాపు అరవభూమి శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు. ముందుగా ఉదయం గ్రామదేవత పోలేరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాంప్రదాయబద్ధంగా విన్నమాల గ్రామానికి చేరుకుని పెద్ద కాపు అరవభూమి శ్రీనివాసులురెడ్డి నివాసంలో అమ్మవారి ఆలయం నుంచి తీసుకు వచ్చిన తాంబూలాన్ని ఆయనకి అందించారు. జాతర మహోత్సవ వేడుకలను సజావుగా నిర్వహించేలా.. చర్యలు చేపట్టాలని ఆయనను కోరారు. ప్రతి ఏడాదిలాగే జాతర సజావుగా నిర్వహించేలా విన్నమాల గ్రామం కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ మంగళవారం మొదటి చాట్టింపు నిర్వహించనున్నామన్నారు. మూడు చాటింపులు అనంతరం మే 4వ తేదీ ఘట్టం, 6వ తేదీ అమ్మవారి నిలుపుదల, 7వ తేదీన జాతర నిర్వహణ, ఊరేగింపు, నిమజ్జనంతో జాతర వేడుకలు ముగుస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆకుల కుబేరుమని, నల్లబోతుల రామారావు, దేవత కిషోర్, గుంటూరు లక్ష్మయ్య, నాన్న బాల సుబ్బారావు, చేపల వెంకటేశ్వర్లు, బిరద వాడ నారాయణ,రవి, ఐటిడిపి వెంకటేశ్వర్లు, ఓజిలి మండల కురుగొండ గ్రామం తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ దార అంకయ్య తదితరులు, పాల్గొన్నారు.





## అన్ని కాన్పులను విధిగా నమోదు చేయాలి

**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి**

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** జిల్లా లోని ప్రైవేట్ హాస్పిటల్స్ నర్సింగ్ హెూమ్‌లలో జరిగే కాన్పుల సంఖ్యను విధిగా హెచ్ఎంఐఎస్, సి ఆర్ ఎస్ పోర్టల్ లో ప్రతి జననాన్ని నమోదు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.టి. సుధారాణి ప్రవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలను ఆదేశించారు. బుధవారం డిఎంహెచ్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుధారాణి మాట్లాడుతూ ప్రవేట్ ఆసుపత్రిలో జరిగే ఏ ఒక్క కాన్పు నమోదు మిస్ కాకూడదని, అదేవిధంగా ప్రతి జననాన్నిపై పోర్టల్‌లో నమోదు చేయాల్సిన బాధ్యత ప్రైవేట్ ఆసుపత్రుల వారిదే నని, ఈ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఏపీ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం పరిధిలో సంబంధిత ప్రైవేట్ ఆస్పత్రులు, నర్సింగ్ హెూమ్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అసంపూర్తిగా ఉన్న గృహాలను వెంటనే పూర్తి చేయాలి

**శాంతిపురం మేజర్‌న్యూస్:** ఎంపీడీవో ఎ.పి.ఆర్.కుమారు శివరామపురం గ్రామ పంచాయతి, గట్టు గ్రామంలో ఎన్.టి.ఆర్ హౌసింగ్ పథకం కింది మంజూరు కాబడి అసంపూర్తిగా ఉన్న గృహములను పరిశీలించి ఏప్రిల్ నెలాఖరు లోపల పూర్తి చేయాలని లబ్ధిదారులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం అదనపు సాయంగా ఎస్సీ, బిసిలకు రూ. 50,000, ఎస్టి లకు రూ.75,000 మంజూరుకు ఉత్తర్వులు జారి చేసియున్నారని, దీనితో యూనిట్ విలువ ఎస్సీ బీసీ రూ.2,30,000లు, ఎస్టీలకు రరూ.2,55,000లు అవుతుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు వినియోగించుకొని అసంపూర్తిగా ఉన్న గృహాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి గిరిబాబు, ఇంజినీరింగ్ సహాయకులు హరిక్రిష్ణ, సంక్షేమ సహాయకులు రమేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 10 మందికి రూ.లక్ష జరిమానా

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 10 మంది ముద్దాయిలను 4 వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి నందు హాజరు పరచగా జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం 10 మందికి రూ.1,00,000 జరిమానా విధించారు. రోడ్డుపైన వాహన దారులకు, పాదచారులకు, ఇబ్బంది కలుగజేసే రోడ్డుకి ఇరువైపులా వ్యాపారాలు చేస్తూ ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న 21 వ్యక్తులపై U/S 285 BNSS ప్రకారం కేసులు నమోదు చేసి కోర్టు యందు హాజరు పెట్టగా ఒక్కొక్కరికి 500 రూపాయలు చొప్పున మొత్తము రూ.10,500 ల జరిమానా గా స్పెషల్ కోర్ట్ ఇన్చార్జి మూడవ అదనపు జ్యుడీషియల్ సివిల్ జడ్జి జరిమానా విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు.తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., అభినందించినారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ బాధ్యత తో విధులు నిర్వర్తించాలని సూచించారు.

## శ్రీవారిని దర్శించుకున్న సినీ హీరో ప్రభుదేవా

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ నటుడు కొరియోగ్రాఫర్, ఇండియన్ మైకేల్ జాక్సన్ ప్రభుదేవా దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి సేవలో పాల్గొని మొ క్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికా రులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసారు. ఆలయం వెలుపల ప్రభుదేవా మీడియాతో మాట్లాడుతూ శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వామి దయ అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.





## టౌన్ బ్యాంక్ డైరెక్టర్ ఆవుల జయరాం కుటుంబ సభ్యులకు పరామర్శ

**– మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఆవుల జయరామ్ ఇటీవల శివైక్యం చెందారు. బుధవారం వారి కర్మ క్రియల్లో మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పటాన్ ఫరీద్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాజి శరవణ, కంట ఉదయ్ కుమార్, మాజీ బోర్డు మెంబర్స్ మున్నా రాయల్, బుల్లెట్ జైశ్యామ్ రాయల్, జీవీకే రెడ్డి, ఆశ కిరణ్ తదితరుల పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## సినీ నటుడు మోహన్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డైమండ్ యూత్

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** పద్మశ్రీ డాక్టర్ మంచు మోహన్ బాబుకి మోదుగులపాలెం రేర్ డైమండ్స్ యూత్ ఆధ్వర్యంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన నట జీవితంలో 50 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆయనకు స్వగ్రామమైన మోదుగులపాలెంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, భరత్ కుమార్. దయాకర్. శివకుమార్. కిరణ్. మంచు. మస్తాన్ నాయుడు. మంచు సుధాకర్ నాయుడు. సందీప్. చందు. సురేష్ గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మాధవమాలలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని మాధవ మాల గ్రామ పంచాయ తీలో రెండవ రోజు కూడా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఏర్పేడు పిహెచ్సి వైద్యులు డాక్టర్ శివప్రియ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందిస్తున్నారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు నిర్ధారణ కోసం రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు. 30 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఒకరికి మాత్రమే సాధారణ జ్వరంగా గుర్తించారు. ఈవో పి ఆర్ డి రమణ కుమార్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ,సర్పంచ్ తనయుడు సయ్యద్ కరిముల్లా, టిడిపి నాయకులు చంద్రారెడ్డి, రవి నాయుడు తదితరులు గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య పనులు ముమ్మరం చేశారు. ఎంఎల్ హెచ్ పి ఆశ లతా. కృష్ణవేణి. ఏఎన్ఎం పద్మ. సూపర్వైజర్ సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కే జీ.బీ వీ లలో ప్రవేశాల కోసం ఆన్లైన్ ధరఖాస్తులు స్వీకరణ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కేజీబీవీలలో ప్రవేశాల కోసం ఆన్లైన్ ధరఖాస్తులు స్వీకరణ చేయడం జరుగుతున్నదని అడిషనల్ పాజెక్టు కో ఆర్డినేటర్ ఎం. వెంకటరమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిత్తూరు జిల్లా లోని 8 కే.జీ.బీ.వీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ 6,11 తరగతుల్లో బాలికల ప్రవేశాల కోసం ఆన్లైన్ ధరఖాస్తులు స్వీకరించబడునని,7,8,9,10,12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుండి ఆన్లైన్ ధరఖాస్తులును మార్చి 22 నుండి ఏప్రిల్ 11 వరకు స్వీకరించబడునని, దరఖాస్తుదారుల అర్హతలు అనాధలు, బడిబయట పిల్లలు, డ్రాపౌట్స్, పేద, ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ, బీపీసీ , బాలికలు మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన ధరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణింపబడతాయని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుంది. సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చునని, ఏవైనా సమస్యలు, సందేహాలకు 7075159996, 7075039990 నంబర్లు సంప్రదించాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## కూటమి ప్రభుత్వానికి పెద్దిరెడ్డి కుటుంబానికి చీకటి ఒప్పందం




**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చంద్ర మాకులపల్లి పంచాయతీ కృష్ణాపురం గ్రామంలో వైయస్ ఆర్ సి పి నాయకుడు చేతిలో హత్యకు గురైన రామకృష్ణ కుటుంబ సభ్యుల ను బుధవారం రామచంద్ర యాదవ్ పరామర్శించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి పెదిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి చీకటి ఒప్పందాలున్నాయన్నారు ఈ ఒప్పందల వల్ల అమాయక కార్యకర్తలు బలైపోతున్నారని ఎన్నికలలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారంలో ఉన్న పుంగనూరు తంబాలపల్లినియోజకవర్గం లుఇప్పటికీ పెదిరెడ్డి కుటుంబం చేతుల్లోనే అధికారంలో ఉందని అనడానికి ఇదే నిదర్శనం అన్నారు ఈ సంఘటన ద్వారా పెద్దిరెడ్డి ప్రజలకు పోలీసులకు ఒక సవాల్ విసిరాడని అధికారంఎవరిదైనా ఈ హత్య రాజకీయాలుకొనసాగుతాయనిసంకేతం ఇచ్చాడు అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి చర్యలు మానుకుని పెద్దిరెడ్డిపైనా అతని అనుచరుల పైన చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో పరిస్థితులు ఇంకా దారుణంగా ఉంటాయన్నారు.

## విషపురుగు కాటుకు బాలుడి మృతి

**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వేనాడు పంచాయితీ మూల గ్రామంలో మల్లు తేజేష్ (7 సం) రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా విషపురుగు కుట్టడంతో బాలుడికి విరోచనాలు, వాంతులు కావడంతో వెంటనే సూళ్లూరుపేట వీనస్ ప్రైవేటు ఆసుపత్రి తీసుకొని రాగా అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం చెన్నై కంచికామకోటి హాస్పటల్‌కు తీసుకొని వెళ్ళగా అక్కడ మూడురోజులు చికిత్స చేసే అక్కడ నయం కాకపోవడంతో అక్కడనుండి ఎగ్మోర్ చిన్నపిల్ల హాస్పిటల్‌కి తీసుకొని వెళ్ళగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం చనిపోవడంతో మృతిడి తండ్రి బుధవారం తడ పోలీసులకి పిర్యాదు చేయటంతో తడ ఎస్సై కె కొండప్ప నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం ఎస్సై తన సిబ్బందిని చెన్నైకి పంపి మృతుడి వివరాలు స్వీకరించి పంచనామా నిమితం బందువులకు అప్పగించినట్లు ఎస్ఐ కె కొండప్ప నాయుడు తెలిపారు. దీంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.



## సంఘాల పనితీరును పర్యవేక్షించడానికె లోకోస్ యాప్

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** స్వయం సహాయక సంఘాల పనితీరును పర్యవేక్షించాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం నూతనంగా లోకోస్ యాప్ను తీసుకొచ్చినట్టు తిరుపతి జిల్లా సత్యవేడు గ్రామీణ అభివృద్ధి సంస్థ( వెలుగు) ఏపిఎం డాక్టర్ డాంగే యాదవ్ చెప్పారు.స్థానిక స్త్రీశక్తి భవనంలో లోకోస్ యాప్పై సంఘమిత్రలకు జరిగిన మూడు రోజుల శిక్షణ బుధవారంతో ముగిసింది.ఈ సందర్భంగా వెలుగు ఏపిఎం డాంగే యాదవ్ మాట్లాడుతూ పొదుపులు,రుణ చెల్లింపులు సహా అన్ని సమాచారానికి సంబంధించి నోట్‌బుక్‌లలో ఉంచే సాంప్రదాయ శైలిని ప్రస్తుతం అనుసరిస్తున్న ఎన్హెచ్ జీలకు ఈ ప్రాజెక్ట్ కొత్త ముఖాన్ని అందిస్తుందన్నారు.పైగా ఈ యాప్ ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలు,పొదుపు, ఇతర ఆర్థిక సహాయం వంటి పథకాల ప్రయోజనాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని ఆయన వివరించారు.దీంతోపాటు సంఘం ఏర్పడిన సంవత్సరం,సభ్యుల సంఖ్య,పొదుపు,బ్యాంకు,స్త్రీనిధి రుణాలు,వాయిదాల చెల్లింపులు వంటివి యాప్‌లో నమోదు చేస్తారన్నారు.జాతీయ జీవనోపాధుల మిషన్లో స్వయం సహాయక బృందాల పనితీరును మెరుగుపరచడంతోపాటు పారదర్శకత పెరుగుతుందన్నారు.ప్రభుత్వ పథకాల అమలులో ఇది సహాయపడుతుందని ఆయన చెప్పారు.తప్పుడు తడక లేకుండా స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన నిర్దిష్ట వివరాలను లోకోస్ యాప్లో నమోదు చేయాలని ఆయన సంఘ మిత్రలను కోరారు. ఈ ముగింపు శిక్షణ కార్యక్రమంలో వెలుగు కోఆర్డినేటర్లు పుల్లయ్య,మంగయ్య,అకౌంటెంట్ కాంచన పలువురు సంఘ మిత్రలు పాల్గొన్నారు.




## క్రై సంస్థ సహకారంతో స్టెమ్ ల్యాబ్ ప్రారంభోత్సవం

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:** క్రై సంస్థ సహకారంతో ప్రగతి సంస్థ తిరుపతి వారి ఆధ్వర్యంలో మండలంలోని ముచ్చివోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టెమ్ ల్యాబ్‌ను ప్రారంభించారు. పిల్లలలో సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ పట్ల ఆసక్తి పెంచడమే లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ మాట్లాడుతూ ఏర్పేడు, శ్రీకాళహస్తి మండలాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ,ఎస్టీ జనాభా అధికంగా ఉంది. ఈ పిల్లలు విద్యలో వెనకబడి ఉన్నారు. వీరిలో విద్య పట్ల ఆసక్తి పెంచడం కోసం ఒక్కొక్క స్కూల్‌కి రూ.7 లక్షలు విలువ చేసే స్టెమ్ సెంటర్లను ఏర్పాటు చేశారు. అందులో మోడల్స్ 100, బ్యాక్ డ్రాప్స్ 100, సైడ్ స్లాబ్స్ 16, డెకొరేటివ్ ఫ్లెక్సిస్ 4, ఎలక్ట్రికల్ పాయింట్స్ 5, స్టికర్స్ ఒక సెట్టు, సైంటిస్ట్ ఫ్లెక్సిస్ 10, నేమ్ ప్లేట్ 1, 3డి ప్రింటర్ ఫిలమెంట్ 1, 3డి పెన్ 1, వి ఆర్ సెట్ 1, రోబోట్స్ సెన్సార్ క్లయర్కెట్స్ 10 ఇచ్చారు. వీటిని ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతాలలో ఉత్తీర్ణత శాతం పెరిగి డ్రాప్ అవుట్లు, బాల కార్మికులు, బాల్యవివాహాలు తగ్గుతాయని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఎక్కువమంది పిల్లలు సైన్స్ కోర్సుల పట్ల ఆసక్తి పెంపొందించు కోవాలని సూచించారు. ఎంఈఓ భువనేశ్వరి మాట్లాడుతూ స్టెమ్ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బడిబయటి పిల్లలు, బాలకార్మికులు, బాల్య వివాహాలను నిర్మూలించడానికి ప్రగతి సంస్థ కృషి చేస్తోందని, మండలంలోని అనేక పాఠశాలలు, అంగన్వాడీలకు విలువైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు రమేష్‌బాబు మాట్లాడుతూ పిల్లలు మామూలుగా చదివి నేర్చుకోవడం కంటే ప్రయోగాత్మకంగా కళ్ళతో చూసి నేర్చుకున్న వాటిని ఎక్కువ కాలం గుర్తుంచుకుంటారు. అలాగే ఎక్కువ ప్రభావం పిల్లల మీద ఉంటుంది, ఇటువంటి ప్రయోగాత్మక బోధనకు ఉపయోగకరమైన స్టెమ్‌ల్యాబ్‌ను మా పాఠశాలకు అందించినందుకు బ్రాడ్కామ్, క్రై -బెంగుళూరు, ప్రగతి సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. ఎస్ఎంసి చైర్మన్ ముని రామయ్య మాట్లాడుతూ మా పాఠశాల శ్రీకాళహస్తి మండలంలోనే ఉత్తమ పాఠశాలగా నిలబెట్టడానికి గ్రామస్తులతో కలిసి తగిన కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ముచ్చివోలు సైన్స్, మ్యాథ్స్ ఉపాధ్యాయులు స్మార్ట్ సర్క్యూట్స్ ఇన్నోవేషన్, న్యూటన్ నియమాలు, శరీర భాగాలు మొదలగు ప్రయోగాలను పిల్లలకు వివరించారు. అనంతరం సైన్స్ లో ప్రతిభ కనబరిచిన పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కె నారాయణ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మంజుష, శ్రీకాళహస్తి మండల కోఆర్డినేటర్ ప్రభాకర్, రేణిగుంట మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి, ఏర్పేడు మండల కోఆర్డినేటర్లు శిరీష, బోస్, సిబ్బంది రామచంద్ర, సురేష్, రాజేశ్వరి, సుమలత, పిల్లలు గ్రామస్తులు పాల్గొన్నారు.




## మాకు న్యాయం చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటాం

**- సబ్ స్టేషన్‌లో పనిచేసిన 20 మంది డ్యూటీ ఆపరేటర్స్**



**పుంగనూరు, మేజర్ న్యూస్:** సబ్ స్టేషన్‌లో గతంలో ఏడు సంవత్సరాలు డ్యూటీ ఆపరేటర్లుగా పని చేసామని గత ప్రభుత్వంలో మమ్మల్ని అన్యాయంగా తీసేసారని మేము మంగళం లద్దిగం కోట గడ్డ బోయకొండ సబ్ స్టేషన్‌లో డ్యూటీ ఆపరేటర్లుగా పని చేస్తామన్నారు అప్పటినుంచి అధికారులు చుట్టూ తిరుగుతున్నామన్నారు అయినప్పటికీ ఎటువంటి స్పందన లేదన్నారు ప్రభుత్వం మారిన తర్వాత పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లారామ చంద్రారెడ్డిని మండల టిడిపి అధ్యక్షులు మాధవరెడ్డిని అనేకసార్లు కలిసి మా 20 కుటుంబాలు రోడ్డులో పడకుండా మాకు మా ఉద్యోగాలను ఇప్పించాలని కోరామన్నారు గతంలో సబ్ స్టేషన్ నుండి రిలీవ్ కాకుండా ఉంటే మా అందరి మీద కేసులు పెట్టి డ్యూటీలకు రానివ్వకుండా చేశారన్నారు ఇప్పటికే ఏడి, ఏఈ, డి ఈ, ఎస్ ఈ, సి ఎం డి ఆఫీసు లు చుట్టూ అనేక సార్లు తిరిగామని ఎవరు స్పందించలేదనిఅయితే మీరు మాకు మా ఉద్యోగా లు ఇవ్వకపోతే మేమందరం మా కుటుంబాల నుపోషించుకోవడానికి కష్టమవుతుంది కాబట్టి ఆత్మహత్య చేసుకుని మా చావు కారణం ఏడి, ఏఈ, డిఈ, ఎస్ఈ, సిఎండి వారే అని లేఖ రాసి ఆత్మహత్య చేసుకుంటామన్నారు.

## నీలకంఠేశ్వర స్వామి పరిసర ప్రాంతాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం ముందు భాగంలో ఉన్న ఖాళీ ప్రదేశంలో శ్రీకాళహస్తి పట్టణ పోలీసులు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి గోపి ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది. ఖాళీ ప్రదేశంలో తనిఖీ నిమిత్తం వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీలకంటేశ్వర స్వామి ప్రదేశంలో ఎవరైనా ప్లాస్టిక్ సీసాలు మద్యం సేవించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రాస్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** రాష్ట్రీయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. వెంకటరత్నం. పొదుపు సంఘాల సంచాలకులు వి. నాగరాజు సూచనల మేరకు రాస్. టాటా ట్రస్ట్ క్యాన్సర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని నేడు ఎన్టీఆర్ నగర్ రాస్ క్లస్టర్ ఆఫీస్ ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫీల్డ్ ఆఫీసర్లు దేవకి, సుచిత్ర హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి జీవితం ఈనాడు పని ఒత్తిడి- భారంతో యాంత్రికంగా మారడం వలన తన ఆరోగ్యాన్ని నిర్లక్ష్యంగా చూడడం, వ్యాధి ముదిరితే తప్ప హాస్పిటల్‌కి పోలేని పరిస్థితిలో ఉన్నారని తెలుపుతూ తమ బ్యాంకు ద్వారా మహిళలకు మాత్రమే జీవన సమృద్ధి ఖాతా ఓపెన్ చేసుకొని 15 వేల రూపాయలు నిల్వ తమ ఖాతాలోనే ఉంచుకోగలిగితే క్యాన్సర్ కి పది లక్షలు యాక్సిడెంటల్ కి ఐదు లక్షల వరకు బీమా ఉచితంగా ఉంటుందని తెలిపారు, తదుపరి టాటా ట్రస్ట్ ప్రోగ్రాం మేనేజర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ మొదట తన ఆరోగ్యం బాగుంటే తమ కుటుంబం ఆనందంగా అభివృద్ధి చెందుతుందని , క్యాన్సర్ మహమ్మారిని ఆదిలోనే గుర్తించకపోతే ఎన్నో సమస్యలకు గురికావలసి వస్తుందని కావున ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని, పరీక్షలు చేసుకుని, తీసుకునే ఆహారంలోను, వ్యాయామం లోను తగిన మార్పులు అవసరమని, హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలు పొందవచ్చని, రాస్ ద్వారా అందించే ఈ సేవలు అన్నింటిని సభ్యులందరూ తప్పక సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న మహిళలకు, పురుషులకు రక్తపోటు, మధుమేహం ,నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్లకు సంబంధించి అన్ని పరీక్షలను ఉచితముగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టాటా ట్రస్ట్ డాక్టర్ వెంకయ్య బాబు బృందం, రెడ్డికుమారి, వినీత, మహేంద్ర, రాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేష్, వినోద్, ముఖేష్, రాజేశ్వరి, శబ్న, గౌతమి, జయలలిత, నాగలక్ష్మి, జయంతి,అనిత పొదుపు సంఘాల సభ్యులు, లీడర్లు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## గంగమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**పలమనేరు, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని దిగువ కల్లాడు గ్రామంలో ఉన్న గంగమ్మ తల్లిని బుధవారం పలమనేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడను గ్రామస్తులు ఆహ్వానించి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం అమర్నాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కు పూలహారం వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించినారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట శ్రీనివాసరెడ్డి, విశ్వనాథరెడ్డి, గజేంద్ర, అమర్నాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, వీరభద్ర, తదితరులు పాల్గొన్నారు.

## వేలంపాటలో రూ.11.36లక్షల ఆదాయం

**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** చౌడేపల్లి పంచాయతీకి వివిధ వనరుల ద్వారా రూ 11.36.700 ఆదాయంగా సమకూరినట్లు ఈవో ఆఫీస్ కృష్ణవేణి తెలిపారు బుధవారం స్థానిక పంచాయతీ ఆవరణలో బహిరంగ వేలం పాట నిర్వహించగా వారపు సొంత గిరిబాబు రూ 9.53 లక్షలు ప్రైవేటు బస్టాండ్‌ను శ్రీరాములు రూ 1.81 లక్షలు కొబ్బరి చెట్ల ఫలసాయాన్ని మండే భాస్కర రూ 2700లకు హెచ్చుగా పడి పాట దక్కించు కున్నారన్నారు. వీటన్నింటికీ సంవత్సర కాలపరిమితి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేశ్వర్ స్థానికులు పాల్గొన్నారు.



## యంబియులో రక్తదానం..



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మోహన్‌బాబు జన్మదిన సందర్భంగా ఎంబీయూలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంబీయూ ఛాన్సలర్ మంచు విష్ణు సతీ మణి విరానికా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలోనర్సింగ్ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు 500 మంది రక్తదానం చేశారు. అలాగే 100 మందికి పైగా విద్యార్థులు అవయవ దానం చేస్తామని రిజిస్టర్ చేసుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతిలోని సిమ్స్, రుయా, మెటర్నిటీ, అమర, మారుతి, ఎన్ టిఆర్ ట్రస్ట్ హాస్పిటల్ వారి వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబి యు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, ప్రో.వోస్ట్ డా"నాగరాజ రామారావ్, వైస్ ఛాన్సలర్ ప్రొ. కరుణాకరన్, నర్సింగ్ ప్రిన్సిపాల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## డయాలసిస్ సేవ కేంద్రంలో పాలుపండ్లు పంపిణీ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రాంపల్లి వద్ద గల ఉచితడయాలసిస్ కేంద్రం నందు బుధవారం రెడ్డి ప్రసాద్ జన్మదిన సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పుంగనూరు నోబుల్ వారిచే రోగులకు పాలు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు త్రిమూర్తి రెడ్డి కార్యదర్శి అమరావతి సురేష్ సభ్యులు రఘుపతి రెడ్డి బాలసుబ్రమణ్యం, అమరావతి, రామ్ కుమార్, ప్రకాష్, రాజేంద్ర, డయాలసిస్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## యానాదులకు దుస్తులు పంపిణీ

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** ప్రముఖ నటుడు విద్యాదాత మంచు మోహన్ బాబు జన్మ దిన వేడుకలు సందర్భంగా ఆయన వీరాభిమాని చింతపర్తి తాతయ్య యానాదులకు దుస్తులు పంపినీ చేశారు. బుధవారం గడ్డం వారి పల్లి మార్గంలోని యానాది కాలనీలో గల మహిళలకు చీరలు పిల్లలకు తిను బండారములు పంపిణీ చేశారు నిరుపేదల పాలిట విద్య ప్రదాతగా వెలుగొందుతున్న మంచు మోహన్ బాబు మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని తాతయ్య ఆకాంక్షించారు అనంతరం తిరుపతి సమీపంలోని విద్యానికేతన్‌కు వెళ్లి మోహన్ బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్ బాబు అభిమానులు పాల్గొన్నారు.



## లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని పెనుగొ లకల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని వ్యవసాయ, గృహ విద్యుత్ వినియోగదారులుకు లోఓల్టేజి సమస్య రాకుం డా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు పుంగ నూరు డివిజన్ విద్యుత్ ఈఈ శ్రీనివాసమూర్తి తెలి పారు. పెనుగొలకల సబ్ స్టేషన్‌లో నూతనంగా ఏర్పా టు చేసిన కెపాసిటర్ బుధవారం ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో విద్యుత్ వినియోగదారులకు లో వోల్టేజ్ సమస్య తలెత్తకుండా మోటార్లు,ట్రాన్స్ఫార్మర్లు మరమ్మతులకు గురికాకుండా ఉండాలనే ఉద్దేశంతో లోవోల్టేజ్ సమస్య నివారణకు "అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఈ శ్రీనివాసులు, ఏఈఈ వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.



## దొరస్వామి రాజుకి మాజీ డిప్యూటీ సీఎం నివాళులు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలం ఆర్ కే వి బి పేట, గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రాజుల కండ్రిగ గ్రామంలో ఇటీవల దొరస్వామి రాజు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుం బాన్ని. మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి విదేశాలలో ఉండడంతో వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకుడు దొరస్వామి రాజు దహన క్రియలకు హాజరు కాలేక పోయారు. విదేశీ యాత్రలు ముగించుకొని వచ్చిన మాజీ డిప్యూటీ సీఎం రా జుల కండ్రిగ గ్రామానికి వెళ్లి కీర్తిశేషులు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు దొరస్వామి రాజు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకు లు శేఖర్ రాజు, చందు రాజు, పురుషోత్తమ రాజు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో నేనేరమ్మ పూజారి మృతి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని డిఎం పురం పంచాయతీ పాత దేరాకండిగా గ్రామం నేనేరమ్మ గుంట నేనేరమ్మ ఆలయ పూజారి అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున 12:30నిమిషాలకు గారైన కీర్తి శేషులు శ్రీ బుర్రా కృష్ణమందడి (నైనేరమ్మ పూజారి)గారు స్వర్గస్తులైనారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ శోక తప్త హృదయాలతో వారి కుమారులు సుబ్రమణ్యం, గోపాల్, అనంద్, భారీ కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల గ్రామ స్తులు మృతదేహానికి పూలు మానేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నేనే రమ్మ ఆలయ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని దీంతోపాటు పూజారిగా ఇతని సేవలో కొనియాడారు, ఇతని మృతి పట్ల గ్రామానికి తీరంలోట అన్నారు.



# 21, 22 తేదీల్లో కుప్పం నియోజక వర్గంలో మెగా సదరం క్యాంప్

### కడ పిడి వికాస్ మర్మత్



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే దివ్యాంగులకు మరియు వయోవృద్ధులకు ధృవీకరణ పత్రాలు జారీ చేయుటకు ఈ నెల 21 మరియు 22 తేదిలలో మెగా క్యాంపు కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో కుప్పం నియోజక వర్గం మండలాలకు నిర్వహించబ డునని కడ పిడి వికాస్ మర్మత్ బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిత్తూరు జిల్లా లోని కుప్పం నియోజక వర్గంలోని దివ్యాంగులకు, వయోవృద్ధులకు ధృవీ కరణ పత్రాల కొరకు సదరం క్యాంపులు ప్రభుత్వ ఆసుపత్రి కుప్పం నందు నిర్వహించుటకు జిల్లా కలెక్టరు వారి ఆమోదముతో కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వారు ఈ క్రింది తేదిలలో సంబంధిత మండలాలకు అంగ వైకల్య ధృవీకరణ నిర్ధారించడానికి క్యాంపులు నిర్వహించబ డును. గురువారం 1. గుడుపల్లి 2.శాంతిపురం 3. రామకుప్పం హాజరు కావలసిన ప్రదేశం ప్రభుత్వ ఆసుపత్రి, కుప్పం బుధవారం 1. కుప్పం రూరల్ 2. కుప్పం మునిసిపాలిటి హాజరు కావలసిన ప్రదేశం: ప్రభుత్వ ఆసుపత్రి, కుప్పం ధృవీకరణ పొందడానికి అర్హులు: దారిద్ర్యరేఖకు దిగువనున్న వారు, తెల్ల రేషన్ కార్డు మరియు కుప్పం నియోజక వర్గానికి సంబందించిన ఆధార్ కార్డు కలిగి యున్న వారికి మాత్రమే.అంగ వైకల్య ధృవీకరణ క్యాంపునకు తీసుకోని రావలసిన పత్రములు1. ఆధార్ కార్డ 2. తెల్ల రేషను కార్డ 3. పాసుపోర్టు సైజు ఫోటోలు 4. ఇది వరకే ఏదైనా డాక్టరు దగ్గర చికిత్స పొందిన రిపోర్టు తీసుకోని రావలెను.పై కనబరచిన అన్ని కాపీలు 2 సెట్లు జిరాక్సు తీసుకోని రావలెను.ముఖ్య గమనిక ఈ యొక్క క్యాంపు వివరములు ఏదైనా అవసరమైనయెడల సంబంధిత గ్రామ సచివాలయ సిబ్బందిని వారిని వెంటనే సంప్రదించ వలసినదిగా కోరడమైనది.

## పదో తరగతి పరీక్షల కేంద్రాన్ని తనిఖీ చేసిన సిఐ

కార్వేటినగరం, మేజర్‌న్యూస్: మండలంలోని కత్తిర పల్లి పంచాయితీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జరుగుతున్న పదో తరగతి పరీక్షల కేంద్రాన్ని సిఐ హనుమంతప్ప బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసిన ట్లు ఆయన తెలిపారు.

## 23న ఆత్మగౌర పరిరక్షణ కై మాలల సింహ గర్జన

*– రాయలసీమ మాలల జేఏసీ నేతల పిలుపు*



**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** అనగారిన బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడే రిజర్వేషన్లను పూర్తిస్థాయిలో రద్దు చేయాలని కుట్రతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ తెరపైకి తెచ్చి మాలలను దగా చేసేందుకు ప్రయత్నిస్తోందని రాయలసీమ మాలల జేఏసీ నేతలు ధ్వజమెత్తారు. బుధవారం బాలాజీ కాలనీలోని అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాయలసీమ మాలల జేఏసీ గౌరవ అధ్యక్షుడు అశోకరత్న మాట్లాడారు. 2011 జనాభాను ప్రాతిపదికగా తీసుకొని మాలలను తక్కువగా చూపిస్తూ మాదిగలకు ఉపకరించేలా వర్గీకరణను ఆమోదానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. రాయలసీమ మాలల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తారీఖున భారీ స్థాయిలో తిరుగుతూనే నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్లో 23వ తేదీ సాయంత్రం మూడు గంటలకు మాలల సింహగర్జన సభను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సింహగర్జన సభకు రాయలసీమలోని యావత్ మాల జాతితో పాటు దళిత మేధావులు ఉద్యోగులు, పెద్ద ఎత్తున తరలివచ్చి మాలల ఐక్యతతో తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాయలసీమ మాలల జేఏసీ ప్రతినిధులు మల్లారపు మధు. సుదర్శనం. ఏ ఆర్ అజయ్ కుమార్. ధన శేఖర్. కే మురళి. అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## వేసవికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**గుడిపాల, మేజర్‌న్యూస్:** ఎండలు తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ రశ్మిత బుధవారం బొమ్మసముద్రం ప్రాథమిక వైద్య కేంద్రంలో మీడియా సమావేశంలో తెలిపారు ఈ డాక్టర్ రశ్మిత మాట్లాడు తూ ఎండాకాలం సంభవించడంతో ప్రతి ఒక్కరూ నీరు ఎక్కువగా తాగాలని సూచించారు. బయటకు వెళ్లి పని చేసేవాళ్లు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని ఆమె తెలిపారు. పలుచటి నూలు దుస్తులను ధరించడం వల్ల ఉక్కు పోతనుండి మన శరీరాన్ని కాపాడుకోవచ్చు. మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల మన శరీరానికి వడదెబ్బ నుండి కాపాడుకోవచ్చు. ప్రతి ఒక్కరూ వేసవికాలంలో పండించే పుచ్చకాయ, కడప మల్లీ,దోసకాయ చల్లటి మజ్జిగను సేవించవచ్చని డాక్టర్ తెలిపారు. ఆరుబయట తిరిగివచ్చిన వెంటనే స్నానాలు చేసి సేద తీరితే కొంత ఉపశమనం కలుగుతుందని డాక్టర్ రశ్మిత సూచించారు. వయోవృద్ధులు ఎక్కువసేపు మంచానక పరిమితం కాకుండా చెట్ల కింద సేద తీరితే ఎండ తీవ్రతను తగ్గించి కొంత ఉపశమనం కలుగుతుందని డాక్టర్ తెలిపారు. ఎండలో తిరిగి వచ్చిన వాళ్లకు తల తిరుగుతుంటే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా చికిత్స చేయించుకోవాలని తద్వారా బీపీ, షుగర్, ఉన్నట్లయితే తగిన మందులు ఇవ్వడం ఓరాసిస్ ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ రష్మిత తెలిపారు. ప్రతి ఒక్కరు ఎండలో దృష్టిలో ఉంచుకొని బయట అనవసరంగా ఆరుబయట తిరగకూడదని, అలా తిరిగితే వడదెబ్బ తగులుతుందని జాగ్రత్త వహించి ఎండలో ఎక్కువగా తిరగకుండా తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని డాక్టర్ రష్మిత తెలిపారు.

## దాతల సహాయంతో భక్తులకు రక్షిత మంచినీరు

*– చైర్మన్ పుదూరు లక్ష్మణ్ రెడ్డి*



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని పానగల్‌లో వెలసిన శ్రీశ్రీశ్రీ పొన్నాలమ్మ తల్లి దేవస్థానంకు వచ్చే భక్తులకు రక్షిత మంచినీరు అందించాలని దాతలను సహాయం కోరినట్లు శ్రీకాళహస్తి పట్టణం పొన్నాలమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పుదూరు లక్ష్మణ్ రెడ్డి తెలిపారు. దాతలు మురళి కృష్ణారెడ్డి సంగీత దంప తులు, గోపీనాథ్ రెడ్డి వాణి దంపతులు, తిరుక్కాల వెంకట ముని బాబు, బసీవిరెడ్డి సుబ్బరామిరెడ్డి, పోలి ముని రామయ్య కుటుంబ సభ్యులు, సువర్ణం రవి వారి వారి వంతు సహాయం చేశారు. దీంతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను బుధవారం దాతలు చేతులు మీదుగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వక సభ్యులు, ఆలయ అర్చకుడు జగదీష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం బాడీబిల్డర్లను ప్రోత్సహించాలి



**కుప్పం, మేజర్‌న్యూస్** ఇటీవల జిల్లా లోని సూళూరుపేటలో జరిగిన మిస్టర్ ఆంధ్ర బాడీబిల్డింగ్ ఛాంపి యన్ షిప్ 75 కెజి విభా గంలో కుప్పం కు చెందిన మణి ఛాంపియన్ షిప్ సాధించాడు. దీనిని పురస్క రించుకొని లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ తరపున ఘనం గా సత్కరించారు. ఈ సందర్బంగా లయన్స్‌క్లబ్ అడ్వైసర్ మహేష్ మాట్లా డుతూ ఎవరి ప్రొఫాషనల్ ట్రైనింగ్ లేకుండా స్వయంగా మూడు సంవత్సరాలు కష్టపడి ఈ ఘనత సాధించడం యువకులకు స్ఫూర్తి గా నిలవడం ఎంతో అభినందనీయం అని తెలిపారు.అదే విదంగా బాడీబిల్డర్ మణి మాట్లాడుతూ ప్రభుత్వం కూడ బాడీబిల్డింగ్‌ని ప్రోత్స హించాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ ప్రసాద్, డైరెక్టర్ సెల్వం, బాడీ బిల్డర్స్, యువకులు పాల్గొన్నారు.

## రూ.6.4 లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**కుప్పం, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో నిరుపేద చిరు వ్యాపారుల సంఘ సభ్యుడు వేలు కుటుంబ సభ్యులకు ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పి.ఎస్. మునిరత్నం చేతులు మీదు గా సీఎం రిలీఫ్ ఫండ్ 6 లక్షల 40 రూపాయల చెక్కును బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పేదలకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు రాజ్ కుమార్, టిటిడి బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం,జనసేన అధ్యక్షులు నరేష్, క్లస్టర్ ఇంచార్జ్ సత్యేంద్ర శేఖర్, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు ఎం మంజునాథ్, చిరు వ్యాపారుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్‌లో విజయం సాధించి కప్పు కైవసం చేసుకున్న పోలీస్ జట్టు

**తిరుపతి తారకరామా స్టేడియంలో మెగా కార్పొరేట్ క్రికెట్ లీగ్ 20 టోర్నమెంట్‌లో అమర్ రాజా టీంపై ఫైనల్లో విజయం సాధించి పోలీసులు పోలీస్ జట్టు అభినందించిన జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు**

**తిరుపతిలోని తారకరామా స్టేడియంలో చీర్ల కిరణ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ**

**టోర్నమెంట్‌లో రాఘవులు ఏ రాహుల్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్**

**బెస్ట్ బ్యాట్స్మెన్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ ఆరు మ్యాచ్‌లో 572 పరుగులు సాధించాడు**




**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఐపిఎస్ మాట్లాడుతూ క్రీడలలో అసాధారణ ఆటను కనపరిచి ట్రోఫీని కైవసం చేసుకోవడం ఆనందదాయకం అన్నారు. ఎప్పుడు లేని విధంగా ఈసారి పోలీస్ టీం ఫైనల్‌కు చేరుకుని విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు. క్రీడలలో గెలుపు ఓటమి అనేది సహజం అన్నారు. క్రీడా స్ఫూర్తితోనే అడాలన్నారు. ప్రతి రోజు క్రీడలు అడితే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. విధులలో ఎప్పుడు పని ఒత్తిడితో బిజీగా ఉండే పోలీసులు క్రికెట్‌లో కూడా మంచి ప్రతిభ కనపరిచి ట్రోఫీ సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాయులు, డైరెక్టర్, తిరుపతి ఎయిర్‌పోర్ట్ అథారిటీ సయ్యద్ , డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీసర్ శివ శంకర్ రెడ్డి, ఫిసికల్ డైరెక్టర్, చీర్ల కిరణ్, డైరెక్టర్, టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు చంద్ర, యూనియన్ లీడర్ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే కఠిన చర్యలు : కమిషనర్

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలుంటాయ ఆయన పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వస్తువులపై నిషేధాన్ని విధించిందన్నారు. ప్లాస్టిక్ నిషేధం అమల్లో ఉందని నిషేధిత వస్తువులైన విక్రయించడం, ఉపయోగించడం నేరం అన్నారు. ఈ నిబంధనలు అతిక్రమిస్తే పర్యావరణ చట్టప్రకారం భారీ జరిమానాతో పాటు జైలుశిక్ష కూడా ఉంటుందని హెచ్చరించారు. నిషేధిత వస్తువులను విక్రయిస్తే వాణిజ్య లైసెన్స్ కూడా రద్దు చేయనున్నట్లు తెలిపారు. వ్యాపారులు నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను అమ్మడం మానుకోవాలన్నారు. అలాగే ప్రజలు నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించకూడదని కోరారు.



# సీఎం పర్యటనకు భద్రతా ఏర్పాట్లు ఎస్పీ పరిశీలన

(మొదటిపేజీ తరువాయి)

విమానాశ్రయం చేరుకుని అక్కడ నుండి తిరుమలకు రోడ్డు మార్గం ద్వారా చేరుకుంటారు. రేణిగుంట విమానాశ్రయం నుండి పరిసరాలలో భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఇంటెలిజెన్స్ అధికారులతో కలిసి బుధవారం పర్యవేక్షించారు. ప్రతి ప్రాంతంలో సంబంధిత పోలీసు అధికారులకు సూచనలు ఇస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని కోణాల్లో కట్టుదిట్టమైమ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలలో రోడ్డుకు ఇరువైపులా బాంబు డిస్పోజల్ టీం, డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్, స్పెషల్ పార్టీ పోలీసులతో నిఘా తనిఖీలు చేస్తున్నామన్నారు. అంతే కాకుండా తిరుమల ఘాట్ రోడ్డు ఇరువైపులా స్పెషల్ పార్టీ సిబ్బందితో జల్లెడు పడుతున్నారు పోలీసులు రేణిగుంట నుండి తిరుమలకు వెళ్ళు అన్ని మార్గాలలో సిసి కెమెరాలతో ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్న స్పెషల్ టీం సీఎం పర్యటన రెండు రోజులు సిబ్బంది ఎక్కడ నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్పీ ఈ కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ అధికారులు, నాగభూషణం అదనపు ఎస్పీ క్రైమ్స్, శ్రీనివాసరావు డిఎస్పి రేణిగుంట, రవీంద్రారెడ్డి డి.ఎస్.పి ఆర్మూడ్ రిజర్వ్ సీఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.





# విద్యార్థినిలకు ఆత్మరక్షణపై అవగాహన కార్యక్రమం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరిలోని శ్రీ పద్మావతి జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాలు మేరకు డీఈవో కుమార్ ఆధ్వర్యంలో 360 మంది విద్యార్థినిలకు ఆత్మ రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని శక్తి టీం ద్వారా చంద్రగిరిలోని గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులకు కరాటే మాస్టర్ ఎస్కే ముస్తఫా విద్యార్థులకు ఆత్మరక్షణలో భాగంగా శత్రువుల నుండి తమను తాముఎలారక్షించుకోవాల నేటెక్ నిక్ నేర్పించారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థినులకు ఆత్మ రక్షణ ఎంతో అవసరమన్నారు. ఇంటి నుండి స్కూల్ కు వస్తున్న విద్యార్థులపై అకతాయిలు వల్ల చాల ఇబ్బందులుపడుతున్నారు. అలాంటి వారి నుండి విద్యార్థులు రక్షణకవచంగా మార్షల్‌ఆర్ట్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని శక్తి టీం విద్యార్థులకు వివరించారు. ఇలాంటి మార్షల్ ఆర్ట్స్ చిన్నతనం నుండే ఇలా నేర్పిస్తే.. విద్యార్థులలో మనోధైర్యం పెరిగిదన్నారు. ఇలా విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్లన కుటుంబ సభ్యులకు కూడా ఎంతో ధైర్యంగా ఉంటారన్నారు. ప్రతిఒక్క విద్యార్థికి కుటుంబ సభ్యులు మార్షల్ ఆర్ట్స్ నేర్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శక్తి టీం సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గిరిజ , హెడ్ కానిస్టేబుల్ శాంతి, ప్రధానోపాధ్యాయులు వెంకట రమణ, టీచర్లు ప్రసన్న కుమారి, హిమబిందు, మోహన్ కుమారి, సాయి శ్రీ, ఎన్.పూర్ణచంద్ర, విద్యార్థినిలు పాల్గొన్నారు.





జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## మదర్ తెరిసా ఎంసీఏ కళాశాలలో ముగిసిన వర్క్ షాపు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోనే మదర్ తెరిసా ఎంసీఏ కళాశాలలో స్టాప్ స్కిల్ రెన్యువబుల్ ఎనర్జీ అనే అంశం పై ఏర్పాటుచేసిన 3 రోజుల వర్క్ షాపు బుధవారం పూర్తి అయినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు తెలిపారు. ఈ మూడు రోజుల వర్క్ షాప్‌లో విద్యార్థిని విద్యార్థులకు వివిధ అంశాల పైన అవగాహన కల్పించడానికి వారి నైపుణ్యాన్ని పెంచడానికి కోయంబత్తూరు లోని టాలెంట్ స్క్రాప్ అనే సంస్థకు చెందిన శ్రీ మాత్య డేనియల్, శివాని రైనాలు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనికేషన్ స్కిల్ సాఫ్ట్ స్కిల్ సెల్ఫ్ కాన్ఫిడెన్స్ మెంటర్ ఎబిలిటీని పెంపొందించడానికి తగిన శిక్షణ ఇచ్చారు. ఈ ముగింపు సమావేశంలో కరస్పాండెంట్ డాక్టర్ ఎం రవీంద్ర బాబు తో పాటు చైర్మన్ ఎంఆర్ సునీల్, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, డాక్టర్ రాజకుమార్, ప్రిన్సిపాల్ ప్రభాకర్ నాయుడు, హెచ్ ఓ డీ లు మురళీమోహన్, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధశవానికి అంత్యక్రియలు



**పలమనేరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నున్న అనాధశవానికి అంత్యక్రియలు నిర్వహించినట్లు పలమనేరు పట్టణానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు తెలిపారు. ఈమేరకు బుధవారం ఆసంఘం సభ్యులు మాట్లాడుతూ..నియోజకవర్గ పరిధిలోని పత్తికొండ గ్రామంలో నుండీ ఓ వృద్ధుడు చికిత్స నిమిత్తం ఈనెల 6వతేదీ పలమనేరు ఏరియా ఆసుపత్రికి వచ్చాడనిచికిత్స చేసుకొంటూ 12వ తేదీ మృతి చెందాడన్నారు.ఒక వారం వరకూ ఆసుపత్రిలోని మార్చురీలో ఉంచామని అన్నారు. అయితే మృతుని తరపున వ్యక్తులు ఎవరూ రాకపోవడంతో గంగవరం సి.ఐ.ప్రసాద్ సూచనల మేరకు ఆ శవానికి బుధవారం అంత్యక్రియలు నిర్వహించామని తెలిపారు.ఇందులో హెల్పింగ్ హ్యాండ్స నాగ శివ, శక్తిప్రసాద్, జిలానీజీలు, కుమార్ రాజు, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ట్రాన్స్ ఫార్మర్‌కు ఎంపీడీఓ వినతి

**శాంతిపురం మేజర్‌న్యూస్:** కదిరిముత్తనపల్లి గ్రామంలో నూతనముగా వేసిన బోరుకు అదనపు ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి బోరును ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని గ్రామస్తులు ఎంపీడీవోను కోరారు మరియు ఈ నెల 13,14 వ తేదీన కదిరిముత్తనపల్లి గ్రామంలో జరిగినటువంటి పెద్ద దేవర జాతర సందర్భంగా పంచాయతి రాజ్ శాఖ తరపున త్రాగునీరు, వీధి దీపములు మరియు శానిటేషన్ పనులు చేపట్టి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సమర్ధవంతంగా తగిన సౌకర్యాలు ఏర్పాటు చేసిననందులకు కృతజ్ఞతగా ఎంపీడీవో ను కలిసి గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి చైర్మెన్, మునిరత్నం గౌడ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## హలో మాలల చలో తిరుపతి వాల్ పోస్టర్ల ను ఆవిష్కరణ

**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** మార్చి 23వ తేదీన తిరుపతిలో జరుగు రాయలసీమ మాలల సింహగర్జన బహిరంగ సభకు లక్షల మంది మాల కుటుంబీకులు విచ్చేసి సభను విజయవంతం చేయాలని రాయలసీమ మాలల సింహగర్జన జేఏసీ అధ్యక్షుడు డాక్టర్ యమాల సుదర్శనం పిలుపునిచ్చారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో మండల మాల మహానాడు నాయకుల ఆధ్వర్యంలో చలో మాల చలో తిరుపతి వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్షులు డాక్టర్ యమల సుదర్శనం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ భారత రాజ్యాంగం వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు నిరసనగా మార్చి 23వ తేదీన తిరుపతిలో లక్షల మంది మాలల కుటుంబీకులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మాలల సింహగర్జన బహిరంగ సభకు రాయలసీమ జిల్లాలోని మాల కుటుంబీకులు తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కార్యదర్శి పూతలపట్టు ప్రభాకర్ ఉపాధ్యక్షులు ధన శేఖర్ మాల మహానాడు రాయలసీమ కార్యదర్శి యమల చంద్రయ్య ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు గుండా మనోహర్, అధికార ప్రతినిధి మల్లెల మోహన్, చౌడేపల్లి మాలమహానాడు నాయకులు మణి, రాము రెడ్డి, సురేష్, వెంకటరమణ, ముకుంద, మణి, అశోక్ వేణు, అంజి తదితరులు పాల్గొన్నారు.



# సదరం క్యాంపులను సద్వినియోగం చేసుకోండి



**కుప్పం, మేజర్ న్యూస్ :** కుప్పం నియోజకవర్గం ప్రజలు సదరం క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కడా పిడి పత్రికా ప్రకటన ద్వారా తెలుపగా, టిడిపి నాయకులు కుప్పం టిడిపి కార్యాలయం నందు పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అనేక పథకాలను అమలుపరుస్తున్నట్టు తెలిపారు. ఈ పథకాలు అర్హులకు మాత్రమే అందాలన్న ఉద్దేశంతో నిజమైన లబ్ధిదారుల ఎంపిక కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగుల ధ్రువ పత్రాల పరిశీలన కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు నిర్వహించినట్లు తెలిపారు. ఇందుకోసం గత కొంతకాలంగా రాష్ట్రంలో నూతన దివ్యాంగుల ధ్రువపత్రాల జారిని తాత్కాలికంగా ఆపివేసినట్టు తెలిపారు. రాష్ట్రంలోని ధ్రువపత్రాల పరిశీలన అనంతరం తిరిగి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి దివ్యాంగుల ధ్రువపత్రాలను అందజేయడానికి ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిపారు. ఇందులో భాగంగా కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి నందు ఈనెల 21, 22 తేదీలలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రెండు రోజులు జరిగే ఈ శిబిరాన్ని స్థానిక విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొదటి రోజు గుడుపల్లి, శాంతిపురం, రామకుప్పం మండలాలకు చెందిన వారికి, రెండవ రోజు కుప్పం పట్టణం, కుప్పం మండల గ్రామీణ ప్రాంతాల వారు ఈ శిబిరంలో పాల్గొనవచ్చని తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారు, తెల్ల రేషన్ కార్డు, కుప్పం నియోజక వర్గానికి సంబందించిన ఆధార్ కార్డు కలిగి ఉన్న వారు అర్హులని, ఈ శిబిరానికి వచ్చేవారు ఆధార్ కార్డు, తెల్ల రేషను కార్డు, 4 పాసుపోర్టు సైజు ఫోటోలు, ఇది వరకే ఏదైనా డాక్టరు దగ్గర చికిత్స పొందిన రిపోర్టు తీసుకోని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి పాలక మండలి సభ్యులు శాంతారామ్, పురపాలక సంఘం టిడిపి అధ్యక్షులు రాజకుమార్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు సత్యేంద్ర శేఖర్, టిడిపి నాయకులు ఎల్లప్ప, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనసూయ, జనసేన నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల అండతోనే మా భూ ఆక్రమణ.!!

కుప్పం, మేజర్ న్యూస్ : గ్రామస్థాయి రెవెన్యూ అధికారుల అండతోనే తమ భూమిని కొంతమంది ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని కుప్పం మండలం పైపాల్యం గ్రామానికి చెందిన రైతు ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తండ్రి దశాబ్దాల కాలం క్రితమే కొంత వ్యవసాయ భూమిని కొనడం జరిగిందని, అయితే గతంలో ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో భాగంగా తమకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా స్థానిక రెవెన్యూ సిబ్బంది రీ సర్వే నిర్వహించి తమకు చెందవలసిన భూమిని మిగులు భూమిగా ప్రభుత్వ రికార్డులలో నమోదు చేసి, ఆ భూమిని వేరొకరి పేరు మీద అక్రమంగా నమోదు చేసినట్టు ఆయనే ఆరోపిస్తున్నారు. ఈ భూమి సైతం తమకు భూమి విక్రయించిన వారి పేరు మీద ఉందని, ఈ భూమి తమకే చెందుతుందని, ఈ విషయమై ఇది వరకే జిల్లా జాయింట్ కలెక్టర్ ను కలవడం జరిగిందని, వారి సూచనల మేరకు కుప్పం ఆర్డీవోని సంప్రదించినట్లు తెలిపారు. ఆయన విచారణ జరుపుతున్న సమయంలో అక్రమ దారులకు సహకరించిన రెవెన్యూ అధికారి తమ తండ్రిని బెదిరిస్తూ తమ పేరుతో ఇప్పటికే ఉన్న భూమిని సైతం వేరొకరి పేరుతో రాయించి వేస్తానని, ఇప్పటికైనా అధికారులను కలవడం మానుకోవాలని బెదిరించినట్టు తెలిపారు. తప్పు చేసిన అధికారి బెదిరింపులకు పాల్పడడంతో తన తండ్రి గుండె నొప్పి తెచ్చుకుని పి ఈ ఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణం విడిచినట్టు తెలిపారు. తమ ఆస్తులు నష్టపోవడానికి తన తండ్రి ప్రాణం పోవడానికి కారకులైన వారిపై తగు విచారణ చేపట్టి చట్టరీత్యా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.



## చల్లా బాబు పుంగనూరు రాక

**పుంగనూరు మేజర్ న్యూస్:** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి గురువారం 12 గంటలకి డాన్ బోస్కో స్కూల్ దగ్గర ఒక కార్యక్రమానికి విచ్చేయుచున్నారని మండలపార్టీ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలోకూటమినాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా కోరుచున్నామన్నారు.

## ప్రతి మంగళవారం

## పోలీస్ స్టేషన్లో గ్రీవెన్స్

### – డి ఎస్ పి ప్రభాకర్

**పుంగనూరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు ప్రతి మంగళవారం గ్రీవెన్స్ ఏర్పాటు చేసి తనే స్వయంగా ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పలమనేరు డి.ఎస్.పి ప్రభాకర్ మీడియాకు తెలిపారు ఆయనమాట్లాడుతూ ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు పుంగనూరు పోలీస్ స్టేషన్ లోఫిర్యాదుదారులకు అందుబాటులో ఉంటా అన్నారు.